
# శంకర గురు చరిత్ర ప్రశ్నోత్తర మాలిక




## "శ్రీ గురుభ్యో నమః" విద్యార్థిని విద్యార్థుల సేకరణ

www.gurujnanam.org

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | ఉపోద్ఘాతం | 3 |
| 2 | శంకరుల జన్మ వృత్తాంతం | 7 |
| 3 | శంకరుల జ్ఞానస్తోత్రం, మాతృభక్తి, వామన తత్త్వం | 9 |
| 4 | శంకరుల సన్యాసదీక్ష, గురువులని కలుసుకోవడం, మహావాక్యాల మననం | 11 |
| 5 | గురు పరంపర | 14 |
| 6 | పంచకోశములు, ద్వైత, విశిష్టాద్వైత, అద్వైత సమన్వయము | 16 |
| 7 | బ్రహ్మజ్ఞాని, శంకరుల రచనలు, దక్షిణామూర్తి స్వరూపం శంకరులు | 18 |
| 8 | పద్మపాదాచార్యుని బిరుదు, శంకరుల వ్యాసుల సంవాదం, మండనమిశ్రుని కలియుట | 21 |
| 9 | శంకర మండనమిశ్ర సంవాదం | 23 |
| 10 | జైమిని మహర్షి వివరణ, ఆదిశంకరుల పరకాయ ప్రవేశం, లక్ష్మీనృసింహ కరావలంబ స్తోత్రం | 25 |
| 11 | శంకరుల శ్రీశైలమహాక్షేత్ర యాత్ర, నరసింహ దర్శనం, శివానందలహరి రచన | 27 |
| 12 | అద్వైత సిద్ధాంత సంపత్తి, శృంగేరి చేరడం, తోటకాచార్య జన్మ వృత్తాంతం | 29 |
| 13 | అన్యమతాల ఖండన, తల్లికి ముక్తినిచ్చుట, సర్వజ్ఞ పీఠాధిరోహణ, నలుదిక్కుల పీఠస్థాపన, అవతారాపరిసమాప్తి | 31 |
| 14 | స్తోత్రములు | 34 |

# శంకర గురు చరిత్ర మొదటి భాగం

ఉపోద్ఘాతం:

1.శంకర నామానికి అర్థం విడమరిచి చెప్పండి?

జ. శంకరం :"శం కరోతి ఇతి శంకరః " : శుభం / శాంతి /

సుఖం కలిగించే వాడు శంకరుడు !

2. Which great man came up with the correct dates? శంకరుల పుట్టిన సంవత్సరము కోట వెంకట చలం గారు ప్రకారం?

జ. Kota Venkata Chalam. 500 BC. 500 క్రీస్తు పూర్వము.

3. Define "ఋషి"?

జ.ద్రష్ట ,దర్శించినవాడు.

4. Define Hinduism?

జ. మహర్షులు తపఃశక్తితో వికసించిన అతీంద్రియ శక్తితో చూసిన శాశ్వత సత్యాల సమాహారమే హిందూమతం

5. వేదాంతము అనగా ఏమిటి?

జ. వేదము యొక్క అంతిమ తీర్పు వేదాంతము.

6. ఉపాసనలు, పూజలు దేనికోసం చేస్తారు?

జ. చిత్తశుద్ధి, ఈశ్వరానుగ్రహం కోసం.

7. ద్వంద్వాతీత ఆనందాన్ని పొందటం ఎలా?

జ. శరీర, బుద్ధి, ప్రాణాలు పోయినా ఏది ఉంటుందో, ఆ మూడింటికీ చైతన్యం దేనివల్ల వస్తుందో, దానియందు స్థిరంగా నిలబడి సాక్షిగా చూడగల్గినప్పుడు.

8. ఆస్తికులు ఎన్ని విధములవారు?

జ. ఆస్తికులు షణ్మతాలుగా వ్యాప్తి చెందారు (శైవ, వైష్ణవ, శాక్తేయ, సౌర, స్కాన్ద, గాణాపత్య)

9. షణ్మతాల సమన్వయం చూపి తిరిగి సుప్రతిష్ఠితం చేసినందుకు ఆదిశంకరులని ఏమి అన్నారు?

జ. షణ్మత ప్రతిష్ఠాపనాచార్య.

10. నిగమం అనగా ఏమిటి?

జ. వేదం .

11. ఆగమం అనగా ఏమిటి?

జ. మంత్ర, యంత్ర శాస్త్రాలు, పూజా విధానాలు, ఆలయ విజ్ఞానం, హోమాదులు మొదలగు ఆరాధనా పద్ధతుల గురించి చెప్తూ మహర్షులు వ్రాసినది.

12. షడ్దర్శనములు ఏవి?

జ. వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంస, వేదాంత, న్యాయ దర్శనములు.



13. వైశేషిక దర్శన ఆచార్యుడు ఎవరు?

జ. కణాద మహర్షి.

14. యోగ శాస్త్ర ఆచార్యుడు ఎవరు, ఆయన ఎవరి అంశ?

జ. పాతంజలి, ఆదిశేషుని అంశ.

15. గౌతముడు ఏ దర్శనమునకు ఆచార్యుడు?

జ. న్యాయ

16. షడ్దర్శనములు, షణ్మతాలు ఏఏ మార్గాల కోసం?

జ. షణ్మతాలు ఉపాసనా మార్గం, షడ్దర్శనాలు ఆలోచన మార్గం.

17. ఇన్ని మార్గాలు ఎందుకు చెప్పబడ్డాయి?

జ. సత్యం ఒక్కటే అయినా, జీవులు వారి బుద్ధులు, ఆసక్తులు అనేకం. అందుకు వారి వారి బుద్ధులని పట్టి శాస్త్రం చెప్పిన దేన్నైనా పట్టుకుని తరించవచ్చునని.

18. శంకరుల రచనలు వారు ఏ వయస్సుకి పూర్తి చేసారు?

జ. పదహారవ ఏటికి.

19. శంకరులు ప్రతిపాదించినది ఒక్క వాక్యంలో?

జ. సాత్విక సాధన, తాత్త్విక చింతన.

20. శంకరులు చూపిన కరుణ ఎన్నింటిగా విభజించవచ్చు?

జ. అపార వాఙ్మయం, దేశాటనం చేస్తూ అవైదిక మతాలని ఖండించటం, పీఠస్థాపనతో సనాతన ధర్మాన్ని సుప్రతిష్ఠితం చేయడం.

21. శంకరుల కాలం?

జ. క్రీస్తు పూర్వం 500.

22. శంకరుల తత్త్వాన్ని ఇటీవల అనుభవపూర్వకంగా చూపిన మహానుభావుడు ఎవరు?

జ. రమణులవారు.

23. స్వామి వివేకానంద మాటల్లో శంకరులని ఎలా వర్ణించారు?

జ. "Sankara, the brain".

24. వివేకానంద స్వామి అతి చిన్న వయసులో సాధించిన విజయానికి కారణం?

జ. ఆదిశంకరులు, వారు బోధించిన తత్త్వం.

25. నేడు కళ్లకు కనపడే శంకరులు?

జ. శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారు.

26. ప్రస్తుతకాలంలో (21 వ శతాబ్దం) షణ్మతాల మధ్య సమన్వయము చూపుతూ, సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికి కృషి చేస్తూ "అభినవ షణ్మతా స్థాపనాచార్య"గా బిరుదు పొందిన మహానుభావులు ఎవరు?

జ. బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు

27.కరుణ అనగా ఏమిటి?

జ. ఇతరుల దుఃఖమును చూసి తట్టుకోలేని స్థితి .ఇది ఆత్మ గుణము.

శంకరుల జన్మ వృత్తాంతం:



28.which and whose text most accurately narrates Adi Sankaraacharya's life?

జ. శృంగేరిపీఠం 12వ పీఠాధిపీఠాధివిద్యారణ్యస్వామి  వారు .

29. what is the "slogan" to remember in order to understand శంకర వేదాంతం?

జ.  సాత్విక సాధన  తాత్త్విక  చింతన .

30. "Quote" about Adi Sankaraacharya's mother telling her husband as to why they should pray to God for a son? ( as said in Sankara విజయం)

జ. ప్రారబ్ధ  కర్మలు తీరడానికి శివుడనే కల్ప వృక్షాన్ని ఆశ్రయిద్దాము."నో దేవతాసు జడిమా జడిమా మనుష్యే" దేవతలయందు జడత్వము ఉండదు .మనుష్యుల యందు జడత్వము ఉంటుంది.

31.ఆదిశంకరుల జీవిత చరిత్ర తెలుసుకోవటానికి ఏ గ్రంధం ప్రమాణం? అది ఎవరు వ్రాసారు ?

జ. మాధవీయ "శంకర విజయం". విద్యారణ్యుల  వారు వ్రాసారు.

32. దశమహా విద్యలలో ఏ విద్య ఉపాసనతో ఏ సామ్రాజ్యాన్ని స్థాపించారు?

జ. భువనేశ్వరి విద్యాఉపాసన. విజయనగర మహా సామ్రాజ్యం.

33. హైందవ ధర్మానికి మూల గ్రంధములు ఎన్ని? వాటి పేరులు ఏమి?

జ. మూడు 1)శృతి 2)స్మృతి 3)పురాణాలు

34. వేదాలకు శాఖలు ఎన్ని? వీటికి ఎన్ని భాగాలు? వాటి పేరులు?

జ. ఋగ్వేదం 21 శాఖలు, సామవేదం 1000, యజుర్వేదం 101.

ప్రతి వేదములో నాలుగు భాగాలు: సంహిత,ఆరణ్యకం, బ్రాహ్మణం, ఉపనిషత్ ( వేదాంతం )

35. హిందూ మతాన్ని స్వామి వివేకానంద మాటలలో వివరించండి?

జ. మహర్షులు తమ తపస్సుతో పొందిన అతీంద్రియ శక్తితో దర్శించిన శాశ్వత సత్యాల సమాహారమే హిందూమతం .

36. ఆదిశంకరులు తల్లి తండ్రి పేర్లు, వారు పుట్టిన చోటు, మాసం, తిధి, నక్షత్రం?

జ. ఆదిశంకరాచార్యుల వారు కేరళ లో కాలడి, ఋషాచలం పర్వతం ఉన్న చోట ,పూర్ణ నది తీరాన, ఆర్యామ్బ, శివగురు దంపతులకు, వైశాఖ శుద్ధ పంచమి, ఆరుద్ర నక్షత్రంలో జన్మించారు .

37. విద్యారణ్యుల వారి మాటలో దేవుడు మన సత్సంకల్పముతో చేసిన ప్రార్ధన ఎందుకు తీరుస్తాడు?

జ. "నో దేవతాసు జడిమ జడిమా మనుష్యే"

దేవతలయందు జడత్వము ఉండదు . మనుష్యుల యందు జడత్వము ఉంటుంది.

38. విద్యారణులవారు దర్శించిన శంకరుల వర్ణన చెప్పండి?

జ. తలమీద చిన్న చంద్రవంక, నుదుటి మీద కన్ను ఉన్నట్టు, భుజాలకు శూలం శరీరం స్ఫటిక వర్ణం

39. అన్నిటికి కన్నా గొప్పదైన సంపద ఏది? ఇది తెలియచేసే శ్లోకం చెప్పండి?

జ. నమస్కరించటమే అన్నిటికన్నా గొప్ప సంపద.

"సంపత్కరాణి సకలేంద్రియనందనాని
సామ్రాజ్యదాననిరతాని  సరోరుహాక్షి |
త్వద్వందనాని దురితోధరణోద్యతాని
మామేవ మాతరనిశం కలయంతు  నాన్యే||"

# శంకర గురు చరిత్ర రెండవ భాగం

<u>శంకరుల-జ్ఞానస్తోత్రం, మాతృభక్తి, వామనతత్త్వం:</u>

1. ధర్మ అవతారమునకు జ్ఞాన అవతారమునకు తేడా ఏంటి?

జ. ధర్మ అవతారం లో ధర్మంలో జ్ఞానం ఉంటుంది. జ్ఞానఅవతారం లో జ్ఞానంలో ధర్మం ఉంటుంది.

2. ఆది శంకరులు జ్ఞాన అవతారం కదా, మరి గురువు దగ్గర ఎందుకు విద్యాభ్యాసం చేసారు?



జ. గురువు దగ్గర చేరి వేదపఠనం చేస్తే కానీ జ్ఞానం చెప్పటానికి అర్హత రాదు.

3. సువర్ణ ధార అంటే ఏంటి?

జ. సువర్ణధార అంటే మంచి అక్షర వరుస, ప్రకాశించే జ్ఞానము

4. కనకధార స్తోత్రం పాడినప్పుడు, ఎవరికీ దేవత కనిపించింది. ఎందుకు ?

జ. శంకరులకు. ఎవరు స్తోత్రం నిష్ఠతో పఠిస్తారో వారికి అటువంటి ఫలం సిద్ధిస్తుంది

5. స్తోత్రం లో ఏమి ఉండాలి (విద్య/శక్తిలు)?

జ. యోగ విజ్ఞానం , తత్వ విజ్ఞానం మంత్రం విజ్ఞానం, ఉపాసన రహస్యం ఉంటేనే అది స్తోత్రం

6. సువర్ణ ధారా స్తోత్రం నుంచి మనం ఏమి గ్రహించాలి?

జ. గత జన్మలో ఏమి చేసాము అనుకోకుండా ఈ జన్మలో సత్కర్మలు చేయాలి.

7. ఆమ్నాయం అంటే ఏమిటి?

జ. వల్లె వేయుట

8. ఆది శంకర చార్య ని ఎప్పుడు దక్షిణామూర్తి తో పోలిచారు (సందర్భము చెప్పగలరు)?

జ. బాల్యములో అనేక పండితులు వచ్చి వారికి ఉన్న సందేహాలు/ చిక్కుముడి నివృత్తి చేసుకోవడానికి వచ్చేవారు అది అచ్చం దక్షిణామూర్తి లాగా ఉండేది; నవయవనుడు-బాలుడు రూపంలో గురువు, జ్ఞానం లో పండిన పండితులు, వృద్ధులు శిష్యులు.

9. ఆది శంకరాచార్యని ఎప్పుడు వామన అవతారంతో పోలిచారు (సందర్భము చెప్పగలరు)?

జ. కేరళ దేశ రాజు గారు పరివారాన్ని శంకరుల వద్దకు లాంఛనాలతో పంపి తన ఆస్థానంలో ఆస్థాన పండితులుగ ఉండాలి అని కోరగా, వామనుని వలె సంపదలు తిరస్కరించి, తన ధర్మానికి తగ్గట్టుగా జీవించాలని ఉపదేశించారు.

10. బ్రహ్మచారికి కావలిసింది మరియు నియమాలు ఏమిటి?

జ. బ్రహ్మచారి నియమాలు భిక్ష , నారచీర కట్టి, కఠిన నియమాలతో జీవించాలి, నిరంతరం బ్రహ్మాన్ని అన్వేషిస్తూ ఆత్మ జ్ఞానానికై భౌతిక సుఖాలకు దూరంగా ఉండాలి, అని బ్రహ్మ దేవుడు శాస్త్రం లో చెప్పిన నియములు.


11. ఋణాలు ఎన్ని రకాలు? వాటిని ఎలా తీర్చాలి?

జ. దేవ ఋణం - దేవతలకి నమస్కారం చెయ్యాలి

పితృ ఋణం - తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవాలి పితృ కర్మ చెయ్యాలి

ఋషి ఋణం - ఋషులు నిర్దేశించిన ధర్మబద్ధమైన జీవనం చెయ్యాలి, శాస్త్రాధ్యయనం చెయ్యాలి, ఋషుల వాక్యాలు చెప్పేవారిని గౌరవించాలి.

<u>శంకరుల సన్యాసదీక్ష , గురువులని కలుసుకోవడం, మహావాక్యాల మననం:</u>





12. శంకరుల ఎనిమిది సంవత్సరముల వయస్సులో ఇంటికి వచ్చిన మహాఋషులు ఎవరు?

జ. ఉపమన్యు, దధీచి, మరియు గౌతముడు మొదలైన మహాఋషులు.

13. ఋషులకు శంకరులు ఎవరో తెలుసా?

జ. తెలుసు. శంకరులు శివాంశ సంభూతులని. మనస్సులో నమస్కరించి, బాహ్యంగా ఆశీర్వదించారు.

14. ఆర్యాంబ శంకరుల భవిష్యత్తు అడుగగా, ఋషుల సమాధానం ఏమిటి?

జ. మీ ఆయన తపస్సుకి మెచ్చి స్వప్నంలో శివుడు ప్రత్యక్షమై అల్పాయుష్కుడయిన  జ్ఞాని పుత్రుడుగా కావాలా,దీర్ఘాయుష్కుడయిన  మూర్ఖుడు కావాలా అంటే, వెంటనే శివగురువు జ్ఞానియే కావాలి అని అడిగారు. శంకరుల ఆయువు ఎనిమిది సంవత్సరముల అని చెప్పి, ఎనిమిది, ఎనిమిది, పదహారు సంవత్సరములు అని నిష్క్రమించారు ఋషులు.

15. శంకరుల జీవితం గురించి చెప్పిన శ్లోకం ఏమిటి?

జ. అష్ట వర్షే చతుర్వేది
ద్వాదసే సర్వ శాస్త్రవిత్ ,
షోడశే కృతవాం భాష్యం
ద్వాత్రిమసీ మునిరభ్యగాత్.

16. ఆపత్సన్యాసం అంటే ఏమిటి?

జ. ఎవరైనా ప్రాణాపాయ పరిస్థితి కలిగినప్పుడు మోక్షం కావాలి అనుకుంటే, మనస్సుతో అన్ని విడిచిపెట్టడం, మరణిస్తే ముక్తి లభిస్తుంది.  ఒకవేళ తరువాత బ్రతికితే గురువుని ఆశ్రయించి దీక్షా సన్యాసం తీసుకోవాలి.

17. ఈ సందర్భములో గురువుగారు చెప్పిన ఇద్దరు మహాపురుషులు ఆపత్సన్యాసం తీసుకున్న వారి పేర్లు?

జ. నారాయణ తీర్థులు, త్యాగరాజు.

18. శంకరుల మాతృప్రేమ వివరణ?

జ. 1) తల్లిని జ్ఞాతుల సంరక్షణలో ఉంచి సన్యాసాశ్రమమునకు బయలుదేరుట.

2) అవసాన కాలంలో తల్లి తలచిన వెంటనే వచ్చి తన ధర్మం కొడుకుగా నిర్వర్తిస్తాను అని తల్లి మనసు కుదుట పరిచారు.

19. శంకరులు గురువుని అన్వేషిస్తూ ఏ నది ప్రాంతానికి వచ్చారు ?

జ. నర్మదా నది.

20. శంకరుల గురువుల పేరు?

జ. గోవింద భగవత్పాదులవారు.

21.ప్రాదేశమాత్రం అంటే ఏమిటి?

జ. గోవింద భగవత్పాదులవారు ప్రాదేశమాత్రం వున్న గుహ లో సమాధి స్థితిలో వున్నారు. అంటే ఆ గుహ ద్వారం జానెడు లేదా చుట్టేడు వుంది. అంత చిన్న ద్వారం ద్వారా తన యోగ శక్తితో లోపలి వెళ్ళారు .

22. నీవు ఎవరు అని గురువులు అడిగిన ప్రశ్నకి శంకరుల సమాధానం ఏమిటి?

జ. పంచభూతాలు, వాటి గుణాలు, ఇంద్రియాలు, వాటి సమూహాలు నేను కాదు. ఇవ్వన్ని తీసివేస్తే ఏది మిగులుతుందో అది నేను. సత్, చిత్, ఆనందం నేను అని పదిశ్లోకాలలో తెలియచేసారు.

23. ఆ శంకరుల సమాధానం ఏ పేరుతో ప్రసిద్ధి పొందాయి?

జ. ఆ శ్లోకాలే నిర్వాణదశకం మరియు

దశ శ్లోకి అని  ప్రసిద్ధి పొందాయి.

# శంకర గురు చరిత్ర మూడవ భాగం

గురు పరంపర:

1. సన్యాసము అంటే ఏమిటి?

జ. సత్యమేదో తెలుసుకుని వైరాగ్యముతో సంసారకర్మలను విడచి నివృత్తి మార్గములో కేవలము పరమాత్మ చింతనలో ఉండుట .



2. సన్యాసి యొక్క ముఖ్య కర్తవ్యము ఏమిటి?

జ. శ్రవణము ,మననము ,నిధిధ్యాసనము .

3. సంప్రదాయము అంటే ఏమిటి?

జ. ఋషులచేత ,గురువులచేత ,పెద్దవారి చేత ప్రకృష్టముగా పరిపూర్ణముగా శాస్త్ర సమ్మతముగా చెప్పబడ్డ విజ్ఞానం.

4. శాస్త్రము అంటే ఏమిటి?

జ. ఋషులు తమ తపః శక్తితో పొందిన అతీన్ద్రియ అనుభవాన్ని శాస్త్రము అంటారు.

5. సనాతన ధర్మానికి మొదటి గురువు ఎవరు?

జ. నారాయణుడు

6. చతుర్ముఖ బ్రహ్మగారి ముఖముల పేర్లు ఏమిటి?

జ. ఋగ్ ,యజుర్, సామ ,మరియు అధర్వ వేదములు .

7. ఉపనిషత్తులు వేదాలను దేనిగా వర్ణన చేశాయి?

జ. భగవంతుడి నిట్టూర్పులుగా.

8. వసిష్ఠ మహర్షికి కల వేరు నామాలు ఏమిటీ?

జ. బ్రహ్మమానస సంభూతుడు, ఆది మహర్షి .

9.గురు పరంపర ఏమిటి?

జ. నారాయణుడు, బ్రహ్మ దేవుడు ,వసిష్ఠ మహర్షి ,శక్తి మహర్షి ,పరాశర మహర్షి ,వ్యాసుడు ,శుకమహర్షి ,గౌడ భగవత్ పాదులు ,గోవింద భగవత్ పాదులు ,ఆది శంకరాచార్యులు .

10. గౌడ భగవత్పాదులు రచించిన స్తవము పేరు ఏమిటి? అది దేని గురుంచి?

జ. శుభగోదయ స్తవము, శ్రీ విద్య మర్మముల గురించి .

11. శుభగోదయ స్తవముని స్ఫూర్తిగా తీసుకుని శ్రీ ఆది శంకరాచార్యులు రచించిన దేది?

జ. సౌందర్యలహరి .

12. చాతుర్మాస దీక్ష అంటే ఏమిటి?

జ. సన్యాసులు 4 మాసములు (వర్షా కాలములో) ఎచ్చటికి పరివ్రాజము చెయ్యకుండా ఒకే చోట ఉండి వేదాంత శ్రవణము చేయుట.

13. సిద్ధ భూములు ఏవి?

జ. హిమాలయములు, శ్రీ శైలము ,అరుణాచలం .

14. ప్రతి రోజు ఋషులకు ఏవిధముగా నమస్కరించు కోవాలి?

జ. నమో మహాభ్యో , ఋషిభ్యో , గురుభ్యో నమః అని.

15. ప్రస్థాన త్రయం అంటే ఏమిటి? అవి వేటిని తెలియ బడ్డాయి ?

జ. 1) ఉపనిషత్తులు : శ్రవణము కోసము


2) బ్రహ్మసూత్రములు : మననము కొరకు

3) భగవద్గీత : నిధి ధ్యాసనములకొరకు

<u>పంచ కోశములు , ద్వైత, విశిష్టాద్వైత, అద్వైత సమన్వయము:</u>

16. శంకరులు ఏ పంచకము వ్రాసారు?

జ. కాశీ పంచకం, అది మన లోని కాశీని వేదాంత పరంగా చూపుతుంది.




17. ద్రవిడ దేశం నుండి వచ్చిన శిష్యుడు?

జ. సనంధుడు.

18. పంచ కోశములు ఏవి?

జ. 1) అన్నమయ / స్థూల శరీరము అంటే కనిపించే శరీరము.

2) ప్రాణమయ 3) ప్రాణం మనోమయ / మనస్సు 4) విజ్ఞానమయ విజ్ఞానం /సూక్ష్మ శరీరము)

5) ఆనందమయ సుఖ: దు:ఖం/ కారణ శరీరము

19. మూడు అవస్థలు ఏవి ?

జ. జాగృతి, స్వప్న, సుషుప్తి.

20. తురియ స్థితి అనగా ఏమిటి?

జ. pure consciousness.

21. జాగృతి అవస్థలో ఉన్న చైతన్యం పేరు?

జ. విశ్వరూప.



22. స్వప్న అవస్థలో ఉన్న చైతన్యం పేరు?

జ. తేజస:

23. సుషుప్తి అవస్థలో ఉన్న చైతన్యం పేరు?

జ. ప్రాజ్ఞ.

24. ద్వైత వేదాంత ఉదాహరణలు (గురువుగారు చెప్పిన)

జ. కెరటం సముద్రం యొక్క గొప్పతనాన్ని చూసి నమస్కారము పెట్టుట.

25. విశిష్టాద్వైత వేదాంత ఉదాహరణ?

జ. కెరటం తాను కూడా సముద్రం యొక్క తేజస్సు అని గ్రహింపు .

26. అద్వైత వేదాంత ఉదాహరణ?

జ. కెరటం తాను కూడా సముద్రంలోనిదే అని తెలుసుకొని సముద్రంలో కలయిక.

27. చండాలుడి దర్శనం అయ్యాక రచించిన స్తోత్రం? వాటిలో ఎన్ని శ్లోకాలు ?

జ. మనీషా పంచకము(5).

28. చండాలుడు ఎవరి అవతారం, కుక్కలు ఏమిటి?

జ. విశ్వనాధుడు, కుక్కలు నాలుగు వేదములు.

29. స్వామి శంకరులకు ఏమని సెలవు ఇచ్చారు?

జ. ఆత్మ దృష్టి కలిగి చూడాలని.

# శంకర గురు చరిత్ర నాలుగవ భాగం

<u>బ్రహ్మ జ్ఞాని, శంకరుల రచనలు, దక్షిణామూర్తి స్వరూపమే శంకరులు:</u>

1. బ్రహ్మ జ్ఞాని అంటే ఎవరు?

జ. త్రిగుణాలకి అతీతుడైనటువంటి వాడు.



2. ఆధ్యాత్మిక సాధన అంటే ఏమిటి?

జ. ఆధ్యాత్మిక సాధన అంటే రజో తమో గుణములను తగ్గించు కుంటూ సత్వ గుణం పెంచుకోవడం.

3.గుణాతీత స్థితి పొందినవారికి ఏ రెండు వుండవు?

జ. విధి, నిషేధములు వుండవు.

4. విధి, నిషేధములు అంటే ఏమిటి?

జ. విధి అంటే చెయ్యవలసినది, నిషేధము అంటే చెయ్యకూడనిది.

5.హేయో ఉపాదేయ వర్జిత అన్న లలిత సహస్ర నామం లో "హేయో" అంటే ఏమిటి,"ఉపాదేయ" అంటే ఏమిటి?

జ."హేయో" అంటే విడిచి పెట్టవలసినది, "ఉపాదేయ" అంటే స్వీకరించవలసినది.

6. శంకరులు కల్లుకుండ వాడు ఎవరని తెలుసుకున్నారు? తెలుసుకుని ఎం చేశారు?

జ. శంకరులు కల్లుకుండ వాడు బ్రాహ్మీ భూతుడు అని తెలుసుకుని నమస్కరించారు.

7. ప్రస్థానత్రయం అంటే ఏమిటి?

జ. ప్రస్థానత్రయం అంటే బ్రహ్మసూత్రాలు, భగవద్గీత ,ఉపనిషత్తులు. ఈ మూడింటికి శంకరులు భాష్యం వ్రాసారు.

8. ఎన్ని ఉపనిషత్తులు ప్రధానం? అవి ఏమిటి?

జ. పది. అవి - ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తరీయ , ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్య.

9. శంకరులు ప్రస్థానత్రయం రచించినప్పుడు వారి వయస్సు ఎంత?

జ. 12 సంవత్సరాలు.

10.శ్రవణానికి, మననానికి, నిధి ధ్యాసనానికి ఏ రచనలు ముఖ్యం?

జ. శ్రవణానికి ఉపనిషత్తులు, మననానికి బ్రహ్మ సూత్రాలు , నిధిధ్యాసనానికి భగవద్గీత ముఖ్యం.

11. ప్రకరణ విద్య ద్వారా ఏమి నేర్చుకోవచ్చును?

శంకరులు ఏ ప్రధాన సిద్ధంతాం ప్రతిపాదించారు?

జ. వేదాంతం, అద్వైతం.

12. వివేక చూడామణి ఏ సాహిత్యం (కేటగిరీ) లోకి వస్తుంది?

జ. ప్రకరణ సాహిత్యం.

13. ఆత్మఘ్నుడు అంటే ఎవరు?

జ. తనని తాను చంపుకునేవాడు, తరించే జన్మ వచ్చినా ఉపయోగించుకోలేని వారు.

14. వివేకం తో ఏది తెలుసుకోవాలి?

జ. నిత్యం, అనిత్యం వివేకంతో తెలుసుకోవాలి.

15. ఏక శ్లోకీ, దశ శ్లోకీ రచనలు ఏమిటి?

జ. శంకరులు ఏక శ్లోకీ ఒకటే శ్లోకం లో వేదాంత విద్య అంతా చెప్పారు,  దశ శ్లోకీ 1000 శ్లోకాలలో రచించారు.

16. శంకరులు ఎక్కువ రచనలలో యేమని చెప్పారు?

జ. జాగృతి, తొందరగా మేలుకో.

17. శంకరులు చెప్పిన మూడు రకముల సాహిత్యములు ఏమిటి?

జ. 1) భాష్యగ్రంధాలు 2) ప్రకరణ సాహిత్యం 3) స్తోత్ర సాహిత్యం.

18. వేదము ఎన్ని రకముల దేవతలను చెప్పింది?

జ. రెండు, ఉపాస్య దేవతలు, విశ్వాన్ని నడిపే దేవతలు

19. ఎవరు శంకరుల దివ్య రూపంలో వచ్చారు?

జ. ఉపాస్య దేవత అయిన దక్షిణామూర్తి ఆదిశంకరాచార్య భగవత్పాదులవారి రూపంలో వచ్చారు.

20. దక్షిణామూర్తి యొక్క నాలుగు చేతులు వేటిని సంకేతిస్తున్నాయి?

జ. అమృత కలశం, స్ఫటిక మాల, పుస్తకం, చిన్ముద్ర.

21. దక్షిణామూర్తి ఏ రెండు చేతులు లోపలికి లాగేసుకుని, ఏ రెండు చేతులతో శంకరుల రూపం లో వచ్చారు?

జ. అమృత కలశం, స్ఫటిక మాల లాగేసుకుని, పుస్తకం చిన్ముద్ర తో శంకరుల రూపంలో వచ్చారు.

22. జ్ఞానం కోసం ఎవరిని గురువుగా పెట్టుకోవాలి, ఏమని ధ్యానం చేయాలి?

జ. శంకరులను గురువు గా పెట్టుకొని "శివాయ గురవే నమః" అని ధ్యానం చేయాలి.

**పద్మ పాదాచార్యుని బిరుదు, శంకరుల వ్యాసుల సంవాదం, బ్రహ్మ సూత్రం భాష్య వార్తికం కొరకు మండనమిశ్రుని కలియుట:**

23.శంకరుల వారు ఎన్ని రకాలుగా మన్మధుడుని జయించారు?

జ. శంకరుల వారు రెండు రకాలుగా (అందం లోను , కామం లోను ) మన్మధుడిని జయించారు. స్పటిక సమానమైన శరీరం తో, మన్మధుడి కన్నా గొప్ప అందగాడు. చిన్ముద్ర తో జ్ఞాన్నాన్ని అందించి కామాన్ని జయించారు.

24. చిన్ముద్ర యొక్క అర్ధం ఏమిటి?

జ. ముఖ్యముగా రెండు అర్ధములు ఉన్నాయి.

1) మూడు వేళ్ళు తెరుచుకున్నవి, రెండు వేళ్ళు కలిసినవి. ఇది చిన్ముద్ర.

ఆస్థి (ఉన్నది), భాతి (ప్రకాశిస్తుంది, చిత్), ప్రియం (ఆనందం) ఈ మూడు, మూడు వేళ్ళను సూచిస్తుంది. ఇది బ్రహ్మం యొక్క లక్షణం. నామం, రూపం. ఈ రెండు, రెండు వేళ్ళను సూచిస్తుంది. ఇది ఉపాధి యొక్క లక్షణం. సత్ చిత్ఆనందమే బ్రహ్మం యొక్క స్వరూపం. జగత్ స్వరూపం నామం, రూపం.

ఉదా||బత్తాయి పండు నామం రూపం, అందులోని రసం

సచ్చిదానందం



మనం నామం రూపం వదిలేసి  సత్ చిత్ ఆనందమే అని తెలుసుకోవాలి.  నామం రూపం తీసేస్తే మిగిలేది చిన్ముద్ర చిహ్నం.

2) ప్రపంచం మూడు రకాలు. స్థూల సూక్ష్మ కారణం, జాగ్రత్ స్వప్న సుషిప్తి, సృష్టి స్థితి లయం. ఈ మూడు, మూడు వేళ్ళను  సూచిస్తుంది. ఈ మూడింటితో జీవుడు కలిసాడు. ఈ జీవుడు నాలగవ వాడు.చూపుడు వేళ్ళు జీవుడికిసంకేతం.  ఈ నాలు గింటికి ఆధారం పరమాత్మ. బొటన వేలు పరమాత్మ కి సంకేతం.  మెల్లిగా జీవుడు పరమాత్మ ని పట్టుకున్నాడు. అప్పుడు జీవుడు, ఈశ్వరుడు కలిసి పూర్ణం అయ్యా రు.  ఇదే చిన్ముద్ర చిహ్నం.

25. సనందుడికి పద్మపాదాచార్యుడని పేరు ఎలా వచ్చింది?

జ. శంకరుల ప్రియ శిష్యుడు సనందుడు. మిగిలిన శిష్యులు కొంత అసూయ పడ్డారు. శంకరులు వీళ్ళకి పాఠం చెప్పాలనుకున్నారు. గంగ ఒడ్డులో పాఠం చెప్తున్నప్పుడు స నందుడు లేని సమయం లో, సనందా!ఎక్కడ ఉన్నావ్? అనిపలికారు. గంగ ఆవల ఒడ్డులో ఉన్న సనందుడు విని వెంటనే గంగ దాటారు, అప్పుడు గంగ,  సనందుడి ప్రతీ పాదం కింద పద్మములు పెట్టింది. అది చూసి శిష్యులకి అసూయ తొలగింది. అప్పటి నుండి ఆయనకి పద్మపాదాచార్యుడని పేరు వచ్చింది.

26. శంకరుల వ్యాసుల మధ్య దేని గురుంచి చర్చ జరిగింది? ఎన్ని రోజులు?

జ. శంకరులు బ్రహ్మ సూత్రం భాష్యం పాఠం చెప్తున్నప్పుడు వ్యాసుల వారు వృద్ధ బ్రాహ్మణుని రూపం లో వచ్చి తృతీయ అధ్యాయం లో ఒక సూత్రం గురుంచి చర్చ చే సారు.  ఆ సూత్రం: తదనంతర ప్రతి పాతవౌ రంహతిసమ్పరిష్వతః ప్రశ్న నిరూపాభ య్యామ్. ఈ సూత్రం శంకరులు వ్యాసులు 8 రోజులు చర్చ చేసారు.

27. శంకరులు వ్రాసిన బ్రహ్మ సూత్రం భాష్యంకు వార్తికం రాయడానికి ఎవరిని ఎన్నుకున్నారు?

జ. కుమారుల భట్టు అని గొప్ప కర్మ సిద్ధాంతికుని ఎన్నుకున్నారు. శంకరులు కలిసే సమయంకి ఆయన త్రుషాగ్ని వేసుకుని శరీరం త్యాగం చేస్తున్నారు. అప్పుడు ఆయన తన శిష్యుడు మండనమిశ్రుని కలిసి ఆయన చేత వార్తికంరాయించమని సలహా ఇచ్చారు.

# శంకర గురు చరిత్ర ఐదవ భాగం

శంకర భగవత్పాద , మండనమిశ్ర సంవాదం:

1. కర్మ మార్గ ప్రతిష్ఠాపరుడు ఎవరు? ఆయన శిష్యుడెవరు?

జ. కుమారుల భట్టు శిష్యుడు మండనమిశ్రుడు.

2. స్వతః ప్రమాణము, పరత ప్రమాణము అంటే ఏమిటి?

జ. వేదము స్వతః ప్రమాణము. అది సత్యము. వేరే ఉపమానముల అవసరము లేదు. ఉపమానముల అవసరం ఉన్నది పరత ప్రమాణం.

3. శంకరులు, మండన మిశ్రుడి మధ్య ఏ విషయముపై వాదన జరిగింది?

జ. వేదాన్ని ప్రమాణం గా తీసుకుని కర్మ గొప్పదా, జ్ఞానము గొప్పదా అన్న విషయముపై వాదన జరిగింది.

4. కర్మ సిద్ధాంతం అంటే ఏమిటి?

జ. చేసిన పనులకి ఫలితం ఉంటుంది. ఆ ఫలితం మరు జన్మ లోనికి కూడా అనుభవంలోకి వస్తుంది. ఏది అనుభవిస్తున్నా అది కర్మల ఫలితమే. ప్రతివాడూ

కర్మ ఫలం అనుభవించవలసిందే.



5. సత్కర్మని ఆచరించటం వలన లభించే అపూర్వమునకు మరొక పేరు ఏది?

జ. అదృష్టము.

6. కర్మ మీమాంస లోని లోపము ఏమిటి?

జ. భగవంతుని పక్కకు పెట్టేవరకూ పోతుంది. భక్తి , జ్ఞానముల అవసరము కనిపించదు.

7. ఈశ్వరుడికి, కర్మకు, కర్మ ఫలమునకు సంబంధం ఏమిటి?

జ. కాలమునసరించి కర్మ ఫలము లభిస్తుంది. ఈశ్వరుడు కాల స్వరూపుడు. కర్మ ఫల ప్రదాత. జీవులకు వారి వారి కర్మలకి అనుగుణమైన ఫలమును అందిస్తాడు. ఈశ్వరునికి అర్పణముగా చేసిన కర్మ బంధకారి కాకుండా మోక్షకారి అవుతుంది.

9. బ్రహ్మము అంటే ఏమిటి?

జ. దేని నుండి అన్నీ పుడతాయి, దేనివల్ల పెరుగుతాయో, దేనిలో లయమవుతాయో, అదే బ్రహ్మము.

10.జీవుడు, ఈశ్వరుడు వేరువేరా?

జ. ఒకటే. అంతఃకరణమందు ప్రతిబింబించిన ఈశ్వర శక్తి యే జీవుడు.

జైమిని మహర్షి వివరణ, ఆది శంకరుల పరకాయ ప్రవేశం , లక్ష్మీ నరసింహ కరావలంబ స్తోత్రం:




11. కర్మ ఎలా చేస్తే మోక్షానికి కారణం అవుతుంది?

జ. కర్మ నిష్కామముగా మరియు ఈశ్వరార్పణ బుద్ధితో చేస్తే మోక్షానికి కారణం అవుతుంది.

12. ఉభయభారతి మండనమిశ్రుడు మరియు శంకరుల మెడలో దండలు ఎందుకు వేసింది ? అవి ఎటువంటివి ?

జ. ఉభయభారతి తన పాతివ్రత్య శక్తి తో ఆ దండలు వేసింది. ఎవరు ఓడితే వారి మెడలో దండ వాడుతుంది. అమ్మవారు గృహిణిగా అతిథి మర్యాద చూసుకోవాలి కనుక తాను అక్కడ పూర్తి సమయం వుండలేదు కనుక ఎవరు గెలిచారో నిర్ధారణ కోసం అటువంటి మాలలు వేసింది.

13. సర్వజ్ఞుడు అంటే ఎవరు?

జ. సర్వజ్ఞుడు అంటే అన్నీ ఈశ్వరమయం అని తెలిసినవాడు.

14. శంకరులు ఎవరి శరీరంలోకి ప్రవేశించారు?

జ. శంకరులు అమరకుడు అనే రాజు శరీరం లోకి ప్రవేశించారు.

15. యోగికి ఏ యోగ విద్య ద్వారా వేరే శరీరం లోకి ప్రవేశించడం సాధ్యం?

జ. వజ్రోలి యోగం ద్వారా ఇది సాధ్యం.

16. మన శరీరం లో ప్రాణ వాయువులు ఎన్ని? అవి ఏవి ?

జ. మన శరీరంలో ప్రాణములు వాయువుల రూపం లో ఉంటాయి. అవి పది. ప్రాణ వాయువులు ప్రాణ,అపాన,వ్యాన,ఉదాన మరియు సమాన వాయువులు. ఉప ప్రాణాలు నాగ,కూర్మ,కృకర,దేవదత్త మరియు ధనంజయ  వాయువులు .

17. మరణ సమయంలో శరీరంలోంచి ఏ వాయువు చివరిగా వెడుతుంది?

జ. ధనంజయ  వాయువు.

18. శంకరులు రాజు శరీరంలో తాను నేర్చున్న విద్యను ఏ గ్రంధం రూపంలో వ్రాసారు?

జ. అమరుకం.

19. తన దేహం దగ్ధం అవుతున్నప్పుడు శంకరులు ఏమి చేసారు?

జ. లక్ష్మి నృసింహ  కరావలంబ స్తోత్రం తో అగ్ని తత్త్వం అయిన లక్ష్మి నృసింహ  స్వామిని స్తుతించారు.

20. ఉభయభారతి ఎవరి అంశ? ఎందుకు అవతరించింది?

జ. ఉభయభారతి సరస్వతి దేవి అంశ. దూర్వాసుని శాపం వల్ల  భూమి  పై అవతరించింది.

21. విద్యలు ఎన్ని రకాలు?

జ. అపరా విద్య మరియు పరా విద్య.అపరా విద్యలు అంటే లౌకిక విద్యలు. పరా విద్య అంటే బ్రహ్మ విద్య.

22. ఉభయభారతిని శంకరులు ఏమని ప్రార్ధించారు?


జ. శారద రూపమైన తల్లిని తాను స్థాపించ బోయే శృంగేరి పీఠం లో శారదగా ఆరాధింపబడమని అర్ధించారు.

23. ధర్మ సూక్ష్మము అంటే ఏమిటి?

జ. పైకి పాపముగా గా కనబడినా లోతుగా ఆలోచిస్తే అది ధర్మము. దానినే ధర్మ సూక్ష్మము అంటారు.

# శంకర గురు చరిత్ర ఆరవ భాగం

శంకరుల శ్రీశైల మహా క్షేత్ర యాత్ర, నరసింహ దర్శనం, శివానందలహరి రచన:



1. యోగములు ఎన్ని రకములు అవి ఏమిటి?

జ. మంత్ర యోగ, లయ యోగ, నాద యోగ, హఠ యోగ మరియు రాజ యోగం.

2. శ్రీ ఆది శంకరులు శ్రీ శైల మహా పుణ్య క్షేత్రం లో ఎన్ని గ్రంధాలను రచించారు? అవి ఏమిటి?

జ. శివానందలహరి: 100 శ్లోకాలగ్రంధం

యోగతారావళి: యోగగ్రంధం.

3. పద్మపాదునికి మొదటి సారిగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఏ క్షేత్రం లో దర్శనమిచ్చారు?

జ. అహోబిల క్షేత్రం.


4. మండనమిశ్రుని శంకరులు ఏ నామంతో పిలిచేవారు?

జ. సురేశ్వరాచార్యులు.

5. శ్రీ ఆది శంకరులను శ్రీ శైలం లో ఏ శిష్యుడు తన తపస్సు శక్తి తో రక్షించుకున్నాడు?

జ. పద్మపాదాచార్యులు తన నృసింహోపాసనతో శంకరులని కాపాలికుని బారి నుండి రక్షించారు.

<u>శంకరుల శ్రీశైలం, హరిహర పట్టణము, మూకాంబిక, బలి అగ్రహార యాత్ర:</u>



6. గోకర్ణములో ఉన్న దేవుడు ఎవరు?

జ. మహా బలేశ్వరుడు.

7. సరితము అంటే ఏమిటి?

జ. జలము.

8. ప్రహ్లాదము అర్థము ఏమిటి?

జ. గొప్ప ఆనందముతో  కూడిన ఉత్సాహము కలవాడు

9. మూకాంబిక ఏ రూపము?

జ. నారాయణీ రూపం.

10. పరశురాముని గురువు ఎవరు?

జ. దత్తాత్రేయ స్వామి.

11. శంకరుల పరమ గురువు ఎవరు?

జ. గౌడభవత్పాదుల వారు

12.గౌడభవత్పాదుల వారు రచించిన గ్రంధము ఏది?

జ.శుభగోదయస్తవము .

13. షడూర్మిలు అంటే ఏమిటి?

జ. ఆకలి, దప్పిక , జర , మరణము,సుఖ: దుఃఖాలు.


14. షడ్భావములు అంటే ఏమిటి?

జ. జాయతే , అస్థి, విపరిణామతే,వర్ధతే, క్షీయతే, నస్యతే.

# శంకర గురు చరిత్ర ఏడవ భాగం

<u>అద్వైత సిద్ధాంత సంపత్తి, శృంగేరి, తోటకాచార్య జన్మవృత్తాంతము:</u>

1.శంకరులు ఏ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు?



జ. ఆది శంకరులు వేద వేదాంతములలో ఉన్న అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

2. అద్వైత సిద్ధాంత తత్వానికి సాధన సంపత్తి ఏది?

జ. శాస్త్ర సమ్మతమైన సత్కర్మ ,సత్ప్రవర్తన, భగవత్ భక్తి.

3. శంకరులు వ్రాసిన ప్రకరణాలు, భాష్యాలు, స్తోత్రాలలో ఉన్న తత్వం ఏమిటి?

జ. సత్ప్రవర్తన ,సత్కర్మ ,భక్తి ,వేదాంత ధర్మతత్వాన్ని తెలుపుతాయి.

4. పూర్వ జన్మ వాసనాబలం వల్ల జన్మలు లభిస్తాయని ఎవరి వృత్తాంతం తెలుపుతుంది?

జ. హస్తమలకాచార్యుడి జన్మ వృత్తాంతం.

5. విభాణ్డకుడు ఎవరు? అతడి ఆలయం పేరేమి ?

జ. ఋష్యశృంగుడి తండ్రి విభాణ్డకుడు. వీరి ఆలయం పేరు వలహానికేశ్వరాలయం.

6. శృంగేరిలో లింగానికి కొమ్ము ఎందుకుంటుంది?

జ. ఋష్యశృంగుడు అంగరాజుకు అల్లుడు కానీ చివరి జీవిత దశలో శృంగేరిలో తపస్సు చేసి శివైక్యం చెందాడు అందుకు నిదర్శనంగా లింగానికి కొమ్ము ఉంటుంది.

7. సూత మహర్షి వేదాంత శాస్త్రాన్ని ఒక్క మాటలో చెప్పిన వాక్యం ఏది?

జ. ||సర్వం బ్రహ్మ మయం|| ఈ వాక్యం అర్ధమవుటకు శాస్త్రాధ్యనం అవసరం.

8. అహంకారం దేనివల్ల వస్తుంది?

జ. విద్య ,ధనం ,పదవి ,యవ్వనం వల్ల  అహంకారం వస్తుంది. అవి తీసేస్తే గొప్ప జ్ఞాని అని చెప్పవచ్చు.

9. మానవ ప్రయత్నం వల్ల పొందలేనిది గురు కటాక్షం వల్ల లభిస్తుందని తెలుపుటకు ఏ శిష్యుడి పేరు చెప్పవచ్చు?

జ. శంకరుల 4శిష్యులలో తోటమలకాచార్యుడు .అతడి మొదటి పేరు గిరి.

10. భామతి వ్యాఖ్యా అని గ్రంధం వ్రాసిన దెవరు?

జ. వాచస్పతి మిత్రుడు. ఇతడు పూర్వజన్మలో మండనమిశ్రుడు.

అన్య మతాల ఖండన, తల్లికి ముక్తి నిచ్చుట, సర్వజ్ఞ పీఠ అధిరోహణ, నలు దిక్కుల పీఠస్థాపన, అవతారపరిసమాప్తి:

11.శంకరుల వారు ఆశేతుహిమాచలం పర్యటించి ఎన్ని మతాలను ఖండన చేసార?

జ. డెబ్బైరెండు.

12. అమ్మను సగుణ బ్రహ్మముగ భగవంతుడు ఉన్న లోకములకి (వైకుంఠానికి) పంపడానికి ఏ రూపాన్ని ధ్యానించారు?

జ.శేషపర్యంకం పై ఇరు వైపులా నీలా దేవి, భూదేవి సేవిస్తూ, లక్ష్మి దేవి స్వామి పాదములు ఒడిలో పెట్టుకుని లాలిస్తు ఉన్న నారాయణుడి రూపాన్ని.

13. దహనం ఎలా చెయ్యాలని గురువు గారు చెప్పారు?

జ.దహనం అంటే యజ్ఞద్రవ్యంగా దేహాన్ని ఇవ్వటం అని, తాను నిత్యాగ్నిహోత్రుడుగా ఉంటే ఇంట్లో ఉన్న అగ్నితో లేనివాళ్లు విఛ్చినాగ్ని రగిల్చి మంత్రితం చేసి ఆ అగ్ని తో చేయ్యాలని.

14. తల్లికి ముక్తిని ఇచ్చిన వాళ్లు ఎందరు?

జ. నారాయణ అవతారమైన కపిలాచార్యుడు, ఆదిశంకరులు ఇద్దరే.

15. శంకరులు తల్లిని ఎలా దహనం చెసారు?

జ. యోగశక్తితో అమ్మ భుజాన్ని మదనం చేసి అందులోంచి పుట్టిన అలౌకిక అగ్ని తో దహనం చేశారు.

16. శంకరులు సర్వజ్ఞ పీఠాన్ని ఎలా అధిరోహించారు?

జ. సరస్వతిదేవి సందేశంతో దక్షిణపథం నుండి కాష్మీరదేశ సరస్వతి పీఠానికి వెళ్లి మిగతా పండితులతో శాస్త్రవాదన చేస్తే, వారు ఆయన ముందు మోకరిల్లి ఈ పీఠం మీదే అన్నట్లు గా జయ జయ ధ్వనుల నడుమ
మహఋషుల నలువైపులా కూర్చుండగా దేవతులు పైనుండి పూలవాన కురిపిస్తూండగా దండపీటంతో సర్వజ్ఞ పీఠాన్ని అధిరోహించారు



17. సర్వజ్ఞ పీఠ అధిరోహణ ఘట్టం ఎంత గొప్పదని గురువు గారు చెప్పారు?

జ. రామాయణంలో పట్టాభిషేక ఘట్టం అంత.

18. పశ్చిమం వైపు స్థాపించిన పీఠం వివారాలు?
జ. గోమతి నది తీరంలో ద్వారకలో కాళికాపీఠం స్థాపించి, అక్కడ పద్మపాదాచార్యులని ఆచార్యులుగా పెట్టి సామవేదీయమైన తత్వమసి మహావాక్యాన్ని పెట్టారు (జాంనగర్, గుజరాత్).

19. ఉత్తరాన స్థాపించిన పీఠం వివారాలు?

జ. అలకనంద బదరి ప్రాంతలో జ్యోతిర్మఠం పెట్టి, అక్కడ తోటకాచార్యులని ఆచార్యులుగా, అధర్వ్వేదీయమైన అయమాత్మ బ్రహ్మ అనే మహావాక్యం పెట్టరు (బదరి, ఉత్తరాఖండ్).

20. తూర్పు వైపు స్థాపించిన పీఠం వివారాలు?

జ. మహాదనదితీరంలో గోవర్ధన మఠం ప్రజ్ఞానం  బ్రహ్మ అనే ఋగ్వేద వాక్యం హస్తామలకాచార్యులని పెట్టరు (పూరి, ఒరిస్సా).

21. దక్షిణం వైపు స్థాపించిన పీఠం వివారాలు?

జ. శృంగేరిలో శారదాపీఠం  యజుర్వ్వేదీయమైన అహం బ్రహ్మాస్మి అనే వాక్యంతో సురేశ్వరాచార్యులని నియమించారు (శృంగేరి, కర్నాటక).

22. కాంచి పీఠం కూడ శంకరులే పెట్టారని ఎక్కడ ఉన్నది?

జ. కాంచి పీఠ చరిత్రలో, అలానే అన్ని శంకర పీఠలలొ చేసే సహస్రావళి బట్టి.

23. కేదార్ లోపరమేశ్వరుడు ఇచ్చిన 5 స్పటిక లింగాలు శంకరులు ఎక్కడ ఆరాధింపబడుతున్నాయి?

జ. అవి కేదార్ లో, నేపాల్ లోని పశుపతినాత్ లో, చిదంబరేశ్వరం లో, కాంచీపురంలో,శృంగేరిలో ఇప్పటికి పీఠాదీశ్వరులచే  ఆరాధింపబడుతున్నాయి.

24. బదరిలోని శంకరతీర్థం ఎలా ఏర్పడింది?

జ. తీవ్రమైన చలిలో ఒక చోట తన పాదంతో నొక్కి తీసినవెంటనే ఉష్ణ తీర్థం ఏర్పడి అది శంకరతీర్థంగా ఇప్పటికీ ఉంది.

25. ఎవరు శంకరులని కైలాసానికి రమ్మని కోరారు?

జ. సిద్ధులు, దేవతలు వచ్చిన పని అయ్యిందని

27. శంకరులు ఎలా పరంధామం చెరుకున్నారు?

జ. కార్యావరోహణ దీక్షతో ముప్పైరెండవ ఏట అవతార పరిసమాప్తి చేసి

28. శంకరులు ఇప్పటికీ ఏ రూపంలో ఉన్నారు?

జ. వారు వాఙ్మయ రూపంలో, పీఠాదిపతుల ఆశీర్వాద రూపంలో నేటికి ఉన్నారు.

## గురువు గారు చెప్పిన, నిత్యం పఠించుకునే ప్రధానమైన స్తోత్రాలు:

### నిర్వాణ శతకం:

మనోబుద్ధ్యహంకారచిత్తాని నాహం – న చ శ్రోత్రజిహ్వే న చ ఘ్రాణనేత్రే
న చ వ్యోమభూమిః న తేజో న వాయుః – చిదానందరూపః శివోఽహం శివోఽహమ్ || ౧ ||

న చ ప్రాణసంజ్ఞో న వై పంచవాయుః – న వా సప్తధాతుర్న వా పంచకోశః
న వాక్ పాణిపాదౌ న చోపస్థపాయూ – చిదానందరూపః శివోఽహం శివోఽహమ్ || ౨ ||

న మే ద్వేషరాగౌ న మే లోభమోహౌ – మదో నైవ మే నైవ మాత్సర్యభావః
న ధర్మో న చార్థో న కామో న మోక్షః – చిదానందరూపః శివోఽహం శివోఽహమ్ || ౩ ||

న పుణ్యం న పాపం న సౌఖ్యం న దుఃఖం – న మంత్రో న తీర్థం న వేదా న యజ్ఞాః
అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా – చిదానందరూపః శివోఽహం శివోఽహమ్ || ౪ ||

న మృత్యుర్న శంకా న మే జాతిభేదః – పితా నైవ మే నైవ మాతా న జన్మ
న బంధుర్న మిత్రం గురుర్నైవ శిష్యః – చిదానందరూపః శివోఽహం శివోఽహమ్ || ౫ ||

అహం నిర్వికల్పో నిరాకారరూపో – విభుర్వ్యాప్య సర్వత్ర సర్వేంద్రియాణామ్
సదా మే సమత్వం న ముక్తిర్న బంధః – చిదానందరూపః శివోఽహం శివోఽహమ్ || ౬ ||

**Link to Nirvana Satakam:**

https://www.youtube.com/watch?v=br29S_GBBjQ&app=desktop

## మనీషాపఞ్చకం:

అన్నమయాదన్నమయమథవా చైతన్యమేవ చైతన్యాత్ ।

యతివర దూరీకర్తుం వాఞ్ఛసి కిం బ్రూహి గచ్ఛ గచ్ఛేతి ॥

ప్రత్యగ్వస్తుని నిస్తరఙ్గసహజానన్దావబోధామ్బుధౌ

విప్రోఽయం శ్వపచోఽయమిత్యపి మహాన్కోఽయం విభేదభ్రమః ।

కిం గఙ్గామ్బుని బిమ్బితేఽమ్బరమణౌ చాణ్డాలవీథీపయః

పూరే వాఽన్తరమస్తి కాఞ్చనఘటీమృత్కుమ్భయోర్వాఽమ్బరే ॥

జాగ్రత్స్వప్నసుషుప్తిషు స్ఫుటతరా యా సంవిదుజ్జృమ్భతే

యా బ్రహ్మాదిపిపీలికాన్తతనుషు ప్రోతా జగత్సాక్షిణీ ।

సైవాహం న చ దృశ్యవస్త్వితి దృఢప్రజ్ఞాపి యస్యాస్తి చే-

చ్చాణ్డాలోఽస్తు స తు ద్విజోఽస్తు గురురిత్యేషా మనీషా మమ ॥ ౧॥

బ్రహ్మైవాహమిదం జగచ్చ సకలం చిన్మాత్రవిస్తారితం

సర్వం చైతదవిద్యయా త్రిగుణయాఽశేషం మయా కల్పితమ్ ।

ఇత్థం యస్య దృఢా మతిః సుఖతరే నిత్యే పరే నిర్మలే

చాణ్డాలోఽస్తు స తు ద్విజోఽస్తు గురురిత్యేషా మనీషా మమ ॥ ౨॥

శశ్వన్నశ్వరమేవ విశ్వమఖిలం నిశ్చిత్య వాచా గురో-

ర్నిత్యం బ్రహ్మ నిరన్తరం విమృశతా నిర్వ్యాజశాన్తాత్మనా ।

భూతం భాతి చ దుష్కృతం ప్రదహతా సంవిన్మయే పావకే

ప్రారబ్ధాయ సమర్పితం స్వవపురిత్యేషా మనీషా మమ ॥ ౩॥

యా తిర్యఙ్నరదేవతాభిరహమిత్యన్తః స్ఫుటా గృహ్యతే

యద్భాసా హృదయాక్షదేహవిషయా భాన్తి స్వతోఽచేతనాః ।

తాం భాస్యైః పిహితార్కమణ్డలనిభాం స్ఫూర్తిం సదా భావయ-

న్యోగీ నిర్వృతమానసో హి గురురిత్యేషా మనీషా మమ ॥ ౪॥

యత్సౌఖ్యామ్బుధిలేశలేశత ఇమే శక్రాదయో నిర్వృతా

యచ్చిత్తే నితరాం ప్రశాన్తకలనే లబ్ధ్వా మునిర్నిర్వృతః ।

యస్మిన్నిత్యసుఖామ్బుధౌ గలితధీర్బ్రహ్మైవ న బ్రహ్మవిద్

యః కశ్చిత్స సురేన్ద్రవన్దితపదో నూనం మనీషా మమ ॥ ౫॥

దాసస్తేఽహం దేహదృష్ట్యాఽస్మి శంభో

జాతస్తేంఽశో జీవదృష్ట్యా త్రిదృష్టే ।

సర్వస్యాఽఽత్మన్నాత్మదృష్ట్యా త్వమేవే-

త్యేవం మే ధీర్నిశ్చితా సర్వశాస్త్రైః ॥

॥ ఇతి శ్రీమచ్ఛఙ్కరభగవతః కృతౌ మనీషాపఞ్చకం సమ్పూర్ణమ్ ॥

Link to Maneesha Panchakam:

https://www.youtube.com/watch?v=JgGRUQXN5LI&feature=youtu.be

## కనకధారాస్తోత్రమ్:

వందే వన్దారు మన్దారం ఇందిరానన్ద కందలమ్ |

అమన్దానన్ద సందోహబన్ధురం సిన్ధురాననమ్||

అఙ్గం హరేః పులకభూషణమాశ్రయన్తీ
భృఙ్గాఙ్గనేవ ముకులాభరణం తమాలమ్
అఙ్గీకృతాఖిల విభూతి రపాఙ్గలీలా
మాఙ్గల్యదాస్తు మమ మఙ్గలదేవతాయాః ||౧||

ముగ్ధా ముహుర్విదధతీ వదనే మురారేః
ప్రేమత్రపా ప్రణిహితాని గతాగతాని
మాలాదృశోర్మధుకరీవ మహోత్పలే యా
సా మే శ్రియం దిశతు సాగరసంభవాయాః ||౨||

ఆమీలితాక్ష మధిగమ్య ముదాముకుందం
ఆనంద కన్దమనిమేష మనఙ్గ తన్త్రమ్
ఆకేకర స్థిత కనీనిక పక్ష్మనేత్రం
భూత్యై భవేన్మమ భుజఙ్గశయాఙ్గనాయాః ||3||

బాహ్వన్తరే మధుజితః శ్రిత కౌస్తుభే యా
హారావళీవ హరినీలమయీ విభాతి
కామప్రదా భగవతోపి కటాక్షమాలా
కల్యాణ మావహతు మే కమలాలయాయాః ||౪||

కాలాంబుదాలిలలితోరసి కైటభారే-
ర్ధారాధరే స్ఫురతి యా తటిదఙ్గనేవ
మాతుః సమస్తజగతాం మహనీయమూర్తిః
ర్భద్రాణి మే దిశతు భార్గవనన్దనాయాః ||౫||

ప్రాప్తం పదం ప్రథమతః ఖలుయత్ప్రభావాత్
న్మాఙ్గల్యభాజి మధుమాథిని మన్మథేన
మయ్యాపతేత్తదిహ మన్థర మీక్షణార్థం
మన్దాలసం చ మకరాలయ కన్యకాయాః ||౬||

విశ్వామరేన్ద్ర పదవిభ్రమ దానదక్షమ్
ఆనన్దహేతు రధికం మురవిద్విషోపి
ఈషన్నిషీదతు మయి క్షణ మీక్షణార్థం
ఇన్దీవరోదర సహోదర మిందిరాయాః ||౭||

ఇష్టా విశిష్ట మతయోపి యయా దయార్ద్ర-
దృష్ట్యా స్త్రీవిష్టప పదం సులభం భజంతే
దృష్టిః ప్రహృష్టకమలోదరదీప్తిరిష్టాం
పుష్టిం కృషీష్ట మమ పుష్కరవిష్టరాయాః ||౮||

దద్యా ద్దయానుపవనో ద్రవిణాంబుధారా-
మస్మిన్న కించన విహఙ్గశిశౌ విషణ్ణే
దుష్కర్మ ఘర్మ మపనీయ చిరాయదూరం
నారాయణ ప్రణయినీ నయనాంబువాహః ||౯||

గీర్దేవతేతి గరుడధ్వజ సున్దరీతి
శాకమ్భరీతి శశిశేఖర వల్లభేతి
సృష్టి స్థితి ప్రళయకేళిషు సంస్థితాయ
తస్యై నమస్త్రిభువనైక గురోస్తరుణ్యై ||౧౦||

శ్రుత్యై నమోస్తు శుభకర్మ ఫలప్రసూత్యై
రత్యై నమోస్తు రమణీయ గుణార్ణవాయై
శక్త్యై నమోస్తు శతపత్ర నికేతనాయై
పుష్ట్యై నమోస్తు పురుషోత్తమ వల్లభాయై ||౧౧||

నమోఽస్తు నాళీక నిభాననాయై
నమోఽస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై
నమోఽస్తు సోమామృత సోదరాయై
నమోఽస్తు నారాయణ వల్లభాయై ||౧౨||

నమోఽస్తు హేమాంబుజ పీఠికాయై

నమోఽస్తు భూమండల నాయికయై

నమోఽస్తు దేవాది దయాపరాయై

నమోఽస్తు శార్ఙ్గా యుధ వల్లభాయై ||౧౩||

నమోఽస్తు దేవ్యై భృగునందనాయై

నమోఽస్తు విష్ణోరురాసి స్థితాయై

నమోఽస్తు లక్ష్మ్యై కమలాలయాయై

నమోఽస్తు దామోదర వల్లభాయై ||౧౪||

నమోఽస్తు కాంత్యై కమలేక్షణాయై

నమోఽస్తు భూత్యై భువన ప్రసూత్యై

నమోఽస్తు దేవాదిభి రర్చితాయై

నమోఽస్తు నందాత్మజ వల్లభాయై || ౧౫||

సంపత్కరాణి సకలేన్ద్రియనన్దనాని
సౌభాగ్య/ సామ్రాజ్య దాన నిరతాని సరోరుహాక్షి
త్వద్వన్దనాని దురితోధరణోద్యతాని
మామేవ మాత రనిశం కలయన్తు నాన్యే ||౧౬||

యత్కటాక్షసముపాసనావిధి:

సేవకస్య సకలార్థ సంపదః

సన్తనోతి వచనాఙ్గమానసైః

త్వాం మురారిహృదయేశ్వరీం భజే ||౧౭||

సరసిజనిలయే సరోజహస్తే

ధవళ తమాంశుక గంధమాల్య శోభే

భగవతి హరివల్లభే మనోజ్ఞే

త్రిభువన భూతికరి ప్రసీద మహ్యామ్ || ౧౮||

దిగ్ఘస్తిభిః కనకకుంభ ముఖావసృష్ట-

స్వర్వాహినీ విమలచారుజల ప్లుతాఙ్గీమ్

ప్రాతర్నమామి జగతాం జననీ అశేష-

లోకాధినాథ గృహిణీ అమృతాబ్ధి పుత్రీమ్ ||౧౯||

కమలే కమలాక్ష వల్లభే త్వం

కరుణాపూర తరఙ్గితైరపాఙ్గైః

అవలోకయ మామకించనానాం

ప్రథమం పాత్ర మకృత్రిమం దయాయాః ||౨౦||

దేవి ప్రసీద జగదీశ్వరి లోకమాతః

కల్యాణధాత్రి కమలేక్షణజీవనాథే

దారిద్ర్యభీతిహృదయం శరణాగతం మామ్

ఆలోకయ ప్రతిదినం సదయైరపాంగైః ||౨౧||

స్తువన్తి యే స్తుతిభి రమూభి రన్వహం

త్రయీమయీం త్రిభువనమాతరం రమామ్

గుణాధికా గురుతరభాగ్యభాగిన:

భవన్తి తే భువి బుధ భావితాశయాః ||౨౨||

శ్రీమచ్ఛంకర భగవత్పాదక కృతః కనకధారాస్తవః సంపూర్ణ:

## తోటకాష్టం

విదితాఖిలశాస్త్రసుధాజలధే మహితోపనిషత్ కథితార్థనిధే ।

హృదయే కలయే విమలం చరణం భవ శంకర దేశిక మే శరణమ్ ॥ ౧॥

కరుణావరుణాలయ పాలయ మాం భవసాగరదుఃఖవిదూనహృదమ్ ।

రచయాఖిలదర్శనతత్త్వవిదం భవ శంకర దేశిక మే శరణమ్ ॥ ౨॥

భవతా జనతా సుహితా భవితా నిజబోధవిచారణ చారుమతే ।

కలయేశ్వరజీవవివేకవిదం భవ శంకర దేశిక మే శరణమ్ ॥ ౩॥

భవ ఏవ భవానితి మే నితరాం సమజాయత చేతసి కౌతుకితా ।

మమ వారయ మోహమహాజలధిం భవ శంకర దేశిక మే శరణమ్ ॥ ౪॥

సుకృతేఽధికృతే బహుధా భవతో భవితా సమదర్శనలాలసతా ।

అతిదీనమిమం పరిపాలయ మాం భవ శంకర దేశిక మే శరణమ్ ॥ ౫॥

జగతీమవితుం కలితాకృతయో విచరన్తి మహామహసశ్ఛలతః ।

అహిమాంశురివాత్ర విభాసి గురో భవ శంకర దేశిక మే శరణమ్ ॥ ౬॥

గురుపుంగవ పుంగవకేతన తే సమతామయతాం నహి కోఽపి సుధీః ।

శరణాగతవత్సల తత్త్వనిధే భవ శంకర దేశిక మే శరణమ్ ॥ ౭॥

విదితా న మయా విశదైకకలా న చ కించన కాఞ్చనమస్తి గురో ।

ద్రుతమేవ విధేహి కృపాం సహజాం భవ శంకర దేశిక మే శరణమ్ ॥ ౮॥

ఇతి శ్రీమత్తోటకాచార్యవిరచితం శ్రీశఙ్కరదేశికాష్టకం సమ్పూర్ణమ్ ।

Link to Totakastam: https://www.youtube.com/watch?v=Cr0bBPGs-Tw&feature=youtu.be

## శ్రీలక్ష్మీనృసింహ మమదేహి కరావలమ్బ స్తోత్రమ్:

శ్రీమత్పయోనిధినికేతన చక్రపాణే భోగీంద్రభోగమణిరాజిత పుణ్యమూర్తే |
యోగీశ శాశ్వత శరణ్య భవాబ్ధిపోత లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|1|

బ్రహ్మేంద్రరుద్రమరుదర్కకిరీటకోటి సంఘట్టితాంఘ్రికమలామలకాంతికాంత |
లక్ష్మీలసత్కుచసరోరుహరాజహంస లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|2|

సంసారదావదహనాకరభీకరోరు-జ్వాలావళీభిరతిదగ్ధతనూరుహస్య |
త్వత్పాదపద్మసరసీరుహమాగతస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|3|

సంసారజాలపతితతస్య జగన్నివాస సర్వేంద్రియార్థ బడిశాగ్ర ఝషోపమస్య |
ప్రోత్కంపిత ప్రచురతాలుక మస్తకస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|4|

సంసారకూమపతిఘోరమగాధమూలం సంప్రాప్య దుఃఖశతసర్పసమాకులస్య |
దీనస్య దేవ కృపయా పదమాగతస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|5|

సంసారభీకరకరీంద్రకరాభిఘాత నిష్పీడ్యమానవపుషః సకలార్తినాశ |
ప్రాణప్రయాణభవభీతిసమాకులస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|6|

సంసారసర్పవిషదిగ్ధమహోగ్రతీవ్ర దంష్ట్రాగ్రకోటిపరిదష్టవినష్టమూర్తేః |
నాగారివాహన సుధాబ్ధినివాస శౌరే లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|7|

సంసారవృక్షబీజమనంతకర్మ-శాఖాయుతం కరణపత్రమనంగపుష్పమ్ |
ఆరుహ్య దుఃఖఫలితః చకితః దయాళో లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|8|

సంసారసాగరవిశాలకరాళకాళ నక్రగ్రహగ్రసితనిగ్రహవిగ్రహస్య |
వ్యగ్రస్య రాగనిచయోర్మినిపీడితస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ |9|

సంసారసాగరనిమజ్జనముహ్యమానం దీనం విలోకయ విభో కరుణానిధే మామ్ |
ప్రహ్లాదఖేదపరిహారపరావతార లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్ |10|

సంసారఘోరగహనే చరతో మురారే మారోగ్రభీకరమృగప్రచురార్దితస్య |
ఆర్తస్య మత్సరనిదాఘసుదుఃఖితస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|11|

బద్ధ్వా గలే యమభటా బహు తర్జయంత కర్షంతి యత్ర భవపాశశతైర్యుతం మామ్|
ఏకాకినం పరవశం చకితం దయాళో లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|12|

లక్ష్మీపతే కమలనాభ సురేశ విష్ణో యజ్ఞేశ యజ్ఞ మధుసూదన విశ్వరూప |
బ్రహ్మణ్య కేశవ జనార్దన వాసుదేవ లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|13|

ఏకేన చక్రమపరేణ కరేణ శంఖ-మన్యేన సింధుతనయామవలంబ్య తిష్ఠన్ |
వామేతరేణ వరదాభయపద్మచిహ్నం లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|14|

అంధస్య మే హృతవివేకమహాధనస్య చోరైర్మహాబలిభిరింద్రియనామధేయైః |
మోహాంధకారకుహరే వినిపాతితస్య లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|15|


ప్రహ్లాదనారదపరాశరపుండరీక-వ్యాసాదిభాగవతపుంగవహృన్నివాస |
భక్తానురక్తపరిపాలనపారిజాత లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్|16|

లక్ష్మీనృసింహచరణాబ్జమధువ్రతేన స్తోత్రం కృతం శుభకరం భువి శంకరేణ |
యే తత్పఠంతి మనుజా హరిభక్తియుక్తా-స్తే యాంతి
తత్పదసరోజమఖండరూపమ్|17|

Link to SriLakshmi Narasimha Karavalambam:

https://www.youtube.com/watch?v=rnYdFCRwTL0






శృతి స్మృతి పురాణానాం, ఆలయం కరుణాలయం

నమామి భగవత్పాదం శంకరం లోక శంకరం

# శ్రీ గురువు గారి ఆశీస్సులతో

Contributors of Shankara Guru Charitra-Sept 2018 “Murali”

| | |
|---|---|
| 1) Madhu Mahankali | INDIA |
| 2) Sai Varanasi | New York |
| 3) Pavan Cherukuri | Virginia |
| 4) Rajeswari Medicherla | California |
| 5) Rajeshwari Pusuluri | North Carolina |
| 6) Vidya Tadanki | California |
| 7) Sirisha Kompella | North Carolina |
| 8) Vinayak karra | California |
| 9) Radhika kameswari | Arizona |
| 10) Madhuri Vithala | North Carolina |
| 11) Uma Kameti | California |
| 12) Santhi Akella | California |
| 13) Shiva Rani | California |
| 14) Satyasri Vepa | North Carolina |

సర్వం శ్రీ శంకరాచార్యచరణారవిందార్పణమస్తు

Disclaimer: This document is not for commercial purpose.